క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



ఏవో సుష్మ

తాండూర్: మండల వ్యవసాయ అధికారిగా కె.సుష్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. మండల రైతులకు అందుబాటులో ఉండి, పంటల సాగులో వ్యవసాయ సూచనలు, సలహాలు అందిస్తానని ఏవో సుష్మ తెలిపారు. విధుల్లో చేరిన ఆమెకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

విశ్వేశ్వరాలయంలో నాగస్వాముల పూజలు

వేమనపల్లి: మండల కేంద్రంలోని విశ్వేశ్వరాలయంలో గురువారం కాశీ నుంచి వచ్చిన దిగంబర నాగస్వాములు ప్రత్యేక పూజలు చేశారు. దైవ దర్శనార్థం, సనాతన ధర్మపరిరక్షణ కోసం ప్రతీ జిల్లాలో తిరుగుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక వాహనాల్లో మొత్తం పది మంది స్వాములు వచ్చారు. స్థానికులు వారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. మాజీ ఎంపీపీ కుర్రు వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు కొండ బాపు అల్పాహారం కోసం సామగ్రి, పండ్లు వితరణ చేయగా వంట చేసుకుని వెళ్లిపోయారు.

అపరిచితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి




డాగ్‌తో సోదాలకు వెళ్తున్న సీఐ, ఎస్సైలు

బెల్లంపల్లి: అపరిచితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ అన్నారు. గురువారం తెల్లవారుజామున టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ బస్తీలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేశారు. గంజాయి, మత్తు పదార్థాల ఆచూకీ కోసం నార్కోటిక్ డాగ్‌తో సోదాలు చేశారు. సరైన పత్రాలు లేని 24 బైక్‌లు, 3 ఆటోలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బస్తీల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. బెల్లంపల్లి టూటౌన్ ఎస్సై మహేందర్, తాళ్లగురిజాల, నెన్నెల ఎస్సైలు రమేశ్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్తు కోసమే రోడ్ల విస్తరణ

మంచిర్యాలటౌన్: భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని పట్టణంలో మార్కెట్ రోడ్ల విస్తరణ చేపడుతున్నారని వ్యాపారులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ ఏరియాలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలో గత కొన్నేళ్లుగా ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండడంతో, మార్కెట్ రోడ్డులో పార్కింగ్ చేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావును కలిసి పార్కింగ్ సమస్యను వివరించామని అన్నారు. ఏ త్యాగానికి అయినా సిద్ధమని తాము ఎమ్మెల్యేను కోరగా, ఆయన మున్సిపల్ రోడ్లు ఎంత మేర ఉంటాయో, అంత వరకు మార్కింగ్ చేయిస్తే, తామే స్వయంగా మార్కింగ్ వరకు 3 నుంచి 5 ఫీట్ల వరకు జరుపుకున్నామని అన్నారు. బైక్ వెళ్లలేని పరిస్థితిలో ఉన్న రోడ్లు, ప్రస్తుతం ఫోర్ వీలర్లు సులభంగా వెళ్లేలా విస్తరణ చేపట్టడం శుభపరిణామన్నారు. ప్రజల మేలు కోసం చేస్తున్న అభివృద్ధిని రాజకీయాల కోసం అడ్డుకోవద్దని కోరారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన



బెల్లంపల్లి: నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

బెల్లంపల్లి/జైపూర్/మందమర్రిరూరల్: వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, అధికారులపై జరిగిన దాడికి నిరసనగా బెల్లంపల్లి, జైపూర్, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఉద్యోగులు గురువారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. దాడులు సరికాదని నినాదాలు చేశారు. అధికారులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. బెల్లంపల్లి, జైపూర్ తహసీల్దార్లు జ్యోత్స్న, వనజారెడ్డి, బెల్లంపల్లి ఎంపీడీవో మహేందర్, జైపూర్ ఎంపీవో శ్రీపతిబాపురావుతోపాటు డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఎంపీడీవో మహేందర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మురళీధర్‌రావు, ఆదిలక్ష్మి పాల్గొన్నారు. మందమర్రి తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నాయకులు సతీశ్‌కుమార్, సునీల్, రవీందర్, గణపతి, వేణుగోపాల్ ఉన్నారు.

కార్యవర్గం ఎన్నిక

పాతమంచిర్యాల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కలగూర లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా జుమ్మిడి గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిప్పకుర్తి ఐలయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిప్పరి రాజమల్లయ్య, దుర్గం రాజేశ్, నేరేళ్ల శంకర్ పాల్గొన్నారు.



మంచిర్యాల కేజీబీవీలో పాఠాలు బోధిస్తున్న విద్యార్థిని



విద్యార్థినుల నృత్యాలు



కేంద్రీయ విద్యాలయంలో మహనీయుల వేషధారణలతో చిన్నారులు



అల్ఫోర్స్ పాఠశాలలో..



శ్రీచైతన్య పాఠశాలలో..

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మంచిర్యాలఅర్బన్/దండేపల్లి/జన్నారం/చెన్నూర్‌రూరల్/కోటపల్లి/బెల్లంపల్లి/భీమారం/కాసిపేట/లక్సెట్టిపేట/ శ్రీరాంపూర్/మంచిర్యాలటౌన్/చెన్నూర్/మందమర్రిరూరల్/భీమిని: దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల్లో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. చిన్నారులు మహనీయుల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. వ్యాసరచన, ఉపన్యాస, ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. భీమారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్వేత పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కాసిపేట మండలం ధర్మరావుపేట జెడ్పీ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



దండేపల్లి: వెల్గనూర్ ఉన్నత పాఠశాలలో..



బెల్లంపల్లి: నృత్యం చేస్తున్న విద్యార్థినులు



మంచిర్యాలటౌన్: అంగన్‌వాడీ కేంద్రాల్లో..



జన్నారం: వివేకానంద పాఠశాలలో..



బహుమతి ఇస్తున్న ఇందన్‌పల్లి రేంజ్ అధికారి శ్రీనివాస్



చెన్నూర్ కస్తూర్బాలో..



చెన్నూర్‌రూరల్: పొక్కూరు జెడ్పీఎస్ఎస్‌లో..



భీమారం: బూర్గుపల్లి పాఠశాలలో..



పోలీస్‌స్టేషన్‌లో జరిగిన వేడుకల్లో ఎస్సై శ్వేత



కోటపల్లి: మోడల్‌స్కూల్‌లో..



కోటపల్లి: రాంపూర్ పబ్లిక్ స్కూల్‌లో..



శ్రీరాంపూర్: ఎయిమ్స్ స్కూల్‌లో..



లక్సెట్టిపేట: ఆశ్రమ పాఠశాలలో..



భీమిని: కన్నెపల్లి ఉన్నత పాఠశాలలో..



మందమర్రిరూరల్: మోడల్ పాఠశాలలో..



మంచిర్యాలలోని హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలలో



కాసిపేట: దేవాపూర్‌లో విద్యార్థినికి బహుమతి అందిస్తున్న హెచ్‌ఎం

ఫ్లైఓవర్ బ్రిడ్జి మెట్ల నిర్మాణానికి భూమిపూజ

- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద మెట్ల నిర్మాణ కోసం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గురువారం భూమిపూజ చేశారు. కుర్మపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం రూ.15 లక్షలతో ఫ్లై ఓవర్‌కు మెట్లు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ఆలస్యం కావటానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమన్నారు. రెండు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, కమిషనర్ గద్దె రాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు రఘునాథ్‌రెడ్డి, గోపతిరాజయ్య, గాండ్ల సమ్మయ్య, అబ్దుల్‌అజీజ్ పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మందమర్రిరూరల్: మండలంలోని సారంగపల్లిలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రావు, ఏవో కిరణ్మయి, ఏఈవో తిరుపతి, మండల మాజీ సర్పంచులు, నాయకులు, రైతులు ఉన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

మందమర్రిరూరల్: రాష్ట్రప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మందమర్రి ప్రెస్‌క్లబ్ సభ్యులు గురువారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందించారు. సంజీవ్, శ్రీధర్, రాజు, సంతోష్ ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

నెన్నెల: పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలో అదనపు కలెక్టర్ మోతిలాల్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో పూట గడవడం కష్టంగా మారిందన్నారు. ఐదు నెలల వేతనాలు ఇవ్వకుండా నిలిపివేయడంతో తమ కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పంచాయతీ కార్మికులు కుమార్, వెంకటేశ్, అరుణ్‌గౌడ్, శ్రీనివాస్, వెంకటి, చిలుకయ్య పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్మికులు

'రఘునాథ్‌పై విమర్శలు సరికాదు'

మంచిర్యాలరూరల్(హాజీపూర్): బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లిపై కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలు సరికాదని బీజేపీ నేతలు పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు గడ్డం స్వామిరెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి అశ్విన్‌రెడ్డి మాట్లాడారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌తో నష్టపోయిన బాధితులకు వంద రోజుల్లో పరిహారం చెల్లిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి నేటికి ఇవ్వలేదన్నారు. ఇకనైన ఆయనపై విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. సత్యనారాయణ, మల్లేశ్, సురేశ్, ప్రభాకర్, రాజనర్సు, శ్రీనివాస్, తిరుపతి, గౌరయ్య, స్వామి పాల్గొన్నారు.

నస్పూర్: బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌పై మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రమేశ్ పేర్కొన్నారు. నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులతో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే వద్ద సానుభూతి పొందేందుకు చైర్మన్.. ఇలాంటి విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ఇకనైన పట్టణ అభివృద్ధిపై దృష్టిసారించాలన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ఈర్ల సధానందం, నాయకులు శ్రీనివాస్, కుర్రె చక్రి, వెంకటేశ్, బద్రి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ముంపు రైతులను ఆదుకోవాలి

చెన్నూర్‌రూరల్: చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్ మండలాల్లో ప్రాణహిత, కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో గత నాలుగేళ్లుగా పంటలు ముంపునకు గురవుతున్న రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి కోరారు. మండలంలోని బావరావపేట శివారులో గురువారం నిర్వహించిన సీపీఎం ఏరియా సమావేశంలో మాట్లాడారు. ముంపు ద్వారా రైతులు, ప్రజలకు రూ.12 వేల కోట్ల వరకు నష్టం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఒక్క రూపాయి పరిహారం చెల్లించలేదన్నారు. నాయకులు చందు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

జవహర్‌లాల్ నెహ్రూ జయంతి



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చెన్నూర్: చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని గురువారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు నాగరాజు, చీర్ల సుధాకర్‌రెడ్డి, బషీరొద్దీన్, మంత్రి లక్ష్మణ్, పురుషోత్తం, కరీం పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నిధులు పెంచాలి

బెల్లంపల్లి/చెన్నూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాగం శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బెల్లంపల్లి ఎంఈవో పోచయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకం నిధులు పెంచాలన్నారు. లేకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా చెన్నూర్ ఎంఈవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రాకేశ్‌కు ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకుడు రాజ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు తదితరులు ఉన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

దండేపల్లి: మండలంలోని నెల్కివెంకటాపూర్ సహకార సంఘం కార్యాలయంలో వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. సంఘం చైర్మన్ లింగన్న జెండా ఆవిష్కరించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం

పాతమంచిర్యాల: జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన వడ్లకొండ గంగాధర్‌ను యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) నాయకులు గురువారం సన్మానించారు. జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆయన్ను పూలమాలలు శాలువాలు కప్పి సత్కరించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిందం వెంకటేశ్, నాయకులు ఆర్.రాజేశం, బియ్యాల అరుణ్‌కుమార్, నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

బాల్యమిత్రుడికి ఆర్థికసాయం

దండేపల్లి: మండలంలోని రెబ్బనపల్లికి చెందిన కట్ట సుధాకర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో అతనితో చదువుకున్న 2006-07 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ.26,300 ఆర్థికసాయాన్ని గురువారం అందించారు.

ఆర్థికసాయం

జైపూర్: మండలంలోని దుబ్బపల్లికి చెందిన జ్యోతి ఇటీవల రోడ్డుప్రమాదానికి గురై గాయపడింది. నిరుపేద కుటుంబానికి ఆమె వైద్యఖర్చుల కోసం స్థానికులు రూ.31,036 నగదు సేకరించి వారి కుటుంబానికి అందించారు. ఆర్.భీమరాజు, వెంకటేశ్, కుమార్, అవినాశ్, రాజం, భానుచందర్, దుర్గాప్రసాద్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటిలోని 12వ వార్డుకు చెందిన 10 మంది బీఆర్ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేశ్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ వారికి కండువాలు కప్పారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నరేశ్ పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే చర్యలు

చెన్నూర్: వాహనదారులు, డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్‌లు కలిగి ఉండాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని మంచిర్యాల వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌రెడ్డి అన్నారు. చెన్నూర్‌లో గురువారం వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన ఫిట్‌నెస్ తీసుకోవాలన్నారు. వాహనాల పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించాలన్నారు.

మధుమేహ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



2 కే రన్‌లో లయన్స్‌క్లబ్ శ్రేణులు

బెల్లంపల్లి: మధుమేహవ్యాధిపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని బెల్లంపల్లి లయన్స్ క్లబ్ శ్రేణులు అన్నారు. ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో గురువారం 2 కే రన్ నిర్వహించారు. బజారుఏరియాలోని సింగరేణి తిలక్ స్టేడియం నుంచి పురవీధుల మీదుగా ఏఎంసీ ఏరియా క్రీడా మైదానం వరకు సాగింది. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, సెక్రెటరీ రాజన్న, వైస్ ప్రెసిడెంట్ రమేశ్, ట్రెజరర్ ఆదర్శ్ పాల్గొన్నారు.

పాతమంచిర్యాల: జిల్లాకేంద్రంలోని రాముని చెరువు కట్టపై లయన్స్‌క్లబ్ సభ్యులు గురువారం 2 కే రన్ నిర్వహించారు. వైద్యుడు విశ్వేశ్వర్‌రావు మధుమేహవ్యాధిపై అవగాహన కల్పించారు. శ్రీనివాసరావు, రాజమౌళి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో ఏకాహం

చెన్నూర్: కార్తికమాసం పురస్కరించుకుని చెన్నూర్ శివాలయంలో ఏకాహం భజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏటా పద్మశాలీలు ఇది నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అర్చకుడు మహేశ్వర్‌శర్మ తెలిపారు. ఏకాహం శుక్రవారం మధ్యాహ్నం ముగుస్తుందన్నారు.

వేమనపల్లి: మండల కేంద్రంలోని అన్నపూర్ణ సహిత విశ్వేశ్వరాలయంలో భక్తులు ఏకాహం కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు తరలివచ్చి పాల్గొన్నారు. శుక్రవారంతో ఏకాహం ముగియనుంది. అర్చకులు వెంకన్నశర్మ, సుధీర్‌కుమార్, దిలీప్‌శర్మ పాల్గొన్నారు.

ఆలయాల్లో పూజలు

భీమిని: వైకుంఠ చతుర్దశిని పురస్కరించుకొని కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్, లింగాలలో అభయాంజనేయ స్వామి, కన్నెపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయల్లో గురువారం పూజలు నిర్వహించారు.

ప్రభుత్వ విద్యాసంస్థల సందర్శన

తాండూర్: మండలంలో మహాత్మా జ్యోతి బాపూలే, కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని మండల ప్రత్యేక అధికారి కె.అంజయ్య గురువారం అకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన, వైద్య సదుపాయాలను పరిశీలించారు. తర్వాత ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. తాండూర్‌లో ఇంటింటా సర్వేను పర్యవేక్షించారు. మండల పంచాయతీ అధికారి జి.అనిల్‌కుమార్, ప్రిన్సిపాళ్లు కవిత, వినోద్‌కుమార్, సూపర్‌వైజర్ నందకుమార్, కార్యదర్శులు దివాకర్, ఉదయ్, రాంప్రసాద్ ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను మండల ప్రత్యేకాధికారి సంజీవరెడ్డి గురువారం సందర్శించారు. రికార్డులు, భోజనశాలను పరిశీలించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.ఎంపీడీవో సరోజ, ఎఎస్‌వో అరుణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వైసర్ ఉన్నారు.